# సూరిగాడు

## జి. రామాంజనేయులు

"సార్! మీ పేరు చెప్పుకొని బతుకుతాము. మా సూరిగానికి హాస్టల్లో క్లీనర్ పని యిప్పించండి సార్!" నెల రోజులుగా రాజేంద్ర కనబడిన ప్రతిసారి వెంకయ్య ఇలా ప్రాధేయ పడుతున్నాడు.

రాజేంద్ర యూనివర్శిటీ హాస్టల్ మెస్ సెక్రటరి. వెంకయ్య అడిగినప్పుడల్లా "చూద్దాం!" "సరేలే!" అంటూ తప్పించుకు వస్తున్నాడు. కాని ఈసారి రాజేంద్రకు వెంకయ్యమీద జాలి కలిగింది. ఒక వూరివాడు పోనీ పాపం సాయం చేద్దామనుకొని–

"సరే మధ్యాన్నం డిప్యూటీ వార్డెన్‌తో మాట్లాడుదాం, నువ్వు కూడా రా" అని రాజేంద్ర వెళ్ళిపోయాడు

"మీ దయ సార్" అంటూ వెంకయ్య యూనివర్శిటీ ఆవరణలోని ఒక చెట్టు కింద చతికిల పడ్డాడు

వెంకయ్య తాత రైతు. వెంకయ్య తండ్రి రైతుకూలి. వెంకయ్య పుట్టి పెరిగిన పల్లెలో కూలి దొరక్క, పొట్ట నొక చేత్తో, పెళ్ళాన్ని మరో చేత్తో పట్టుకొని టౌన్ చేరాడు. కొన్నాళ్ళు రిక్షా తొక్కాడు. మరి కొన్నాళ్ళు ఆ పని ఈ పని చేసాడు ఎవరో పుణ్యాత్ముడు దయతలచి ఒక ప్రవేట్ కంపెనిలో చిన్న పనిప్పించాడు అందులో స్వీపర్, అటెండర్, వాటర్‌బాయ్ ఆల్ ఇన్ వన్ వెంకయ్యే

వెంకయ్య జీతం మూడు వందలు పిల్లలు ఐదు మంది ముగ్గురు పిల్లలు పుట్టాక ఆపరేషన్ చేయించుకొమ్మని, ఇద్దరు ముగ్గురు వెంకయ్యకు చెప్పి చూశారు కాని దేవుడిస్తున్న పిల్లల్ని వద్దనుకోవడం మహాపాపమనుకున్నాడు వెంకయ్య అయినా నారు పోసిన వాడు నీరు పోయడా? అని దేవునిపై భారం వేశాడు

ఐదు మంది పిల్లల్నయితే దేవుడిచ్చాడు కాని నీరు గీరు పోసే బాధ్యత తనమీద వేసుకో లేదు ఒకరోజు అప్పులవాడు నక్షత్రకుడిలా వెంటబడేసరికి, ఎక్కడా అప్పు పుట్టక, వాడ్నెలా వదిలించుకోవాలో తెలియక, వెళ్ళి ఆపరేషన్ చేయించుకొని వాడి అప్పు బారినుండి, దేవుడిస్తున్న పిల్లల బారినుండి బతికి బయటపడ్డాడు వెంకయ్య

సూరిగాడు వెంకయ్య పెద్ద కొడుకు. వాడు వాడలోని పిల్లలకంతా పెద్ద దిక్కు. గోలీ లాడ్డంలో మొనగాడు. ఈత కొట్టడంలో చేప పిల్ల. చెట్లెక్కడంలో కోతి పిల్ల. మొత్తానికి వాడు ఎగిరే పక్షి లాంటివాడు పదేళ్ళ పిల్లవాడు

సూరిగాడు స్కూలు కెళ్ళలేదు వాళ్ళయ్య పంపించ లేదు ఉదయాన్నే వాళ్ళయ్య ఉద్యోగాని కెడితే, వాళ్ళ అమ్మ ఇంత ఉడకేసి కూలి కెళుతుంది సూరిగాడు నాలుగు ముద్దలు మింగి నలుగురు పిల్లలను ప్రోగు చేసుకొని ఆటలమీద పడతాడు.

ఎండిపోయిన శరీరం, అతుకులు వేసిన నిక్కరు చిరుగులు పట్టి గుండీ లూడిపోయిన అంగీ. జేబుల నిండా గోలీలు, ఇనుప మేకులు. ఇంకా నానారకాల సామగ్రి. నిర్లక్ష్యంగా మొహం మీద పడే జుట్టు. చీమిడికారే ముక్కు. నడుముకు పాత బెల్టు. ఇదీ సూరిగాడి రూపం. కాని వాడి కళ్ళుమటుకు ఎప్పుడూ ఉత్సాహంగా మెరుస్తూ వుంటాయి.

రాత్రవగానే వాళ్ళ అయ్య మస్తుగా తాగి మాట్లాడే బూతులు, అమ్మ అయ్యను తిట్టే తిట్లు. అన్నం చాలక తమ్ముళ్ళు ఏడ్చే ఏడుపులు వింటూ, రేపటి తన ఆటల ప్రణాళిక గురించి ఆలోచించుకుంటూ నిద్రలోకి జారుకుంటాడు సూరిగాడు.

అప్పుడప్పుడూ చిరుగుల దుప్పటిలోంచి చలిగాడు దూరి బాధిస్తే, ఇంకా అన్నం కావాలని పేగులు వేధిస్తే, స్కూళ్ళకెళ్ళే సీతాకోక చిలుకల్లాంటి తన ఈడు పిల్లల గురించి, వాళ్ళు తినే ఐస్‌క్రీమ్‌లు, బిస్కట్ల గురించి ఆలోచిస్తాడు వాడు

తమ వూరి వాడయిన రాజేంద్ర సహాయంతో సూరిగాడ్ని ముందు క్లీనర్‌గా చేర్పించి తరువాత ఎవరో ఒకరి కాళ్ళో కడుపులో పట్టుకొని సర్వర్‌గా చేస్తే తనకు ఎంతో బరువు వదిలి పోతుందని వెంకయ్య ఆలోచన, ఆశ.

మధ్యాన్నం రాజేంద్ర వెంట డిప్యూటి వార్డెన్ వద్ద కెళ్ళాడు వెంకయ్య 'సార్! ఈయన వెంకయ్యని మా వూరివాడే ఈయన కొడుకుని మన హాస్టల్లో క్లీనర్‌గా చేర్చుకుందాము" అన్నాడు రాజేంద్ర వార్డెన్‌తో

వెంకయ్య వినయంగా చేతులు కట్టుకొని, ఆశగా వార్డెన్ మొహం వైపు చూస్తూ నిలుచున్నాడు.

వార్డెన్ కొన్ని క్షణాలు ఆలోచించి, 'ఇప్పుడెందుకు? మనకు తగినంత మంది వున్నారుగా?" అన్నాడు.

ఆ మాటలు వింటూనే గుండెల్లో రాయి పడింది వెంకయ్యకు.

"సార్! కనికరించండి, బీదముండా కొడుకులం" అన్నాడు దీనంగా చేతులు జోడించి.

"పాపం! పోనీలెండి సార్, చాలా రోజులుగా అడుగుతున్నాడు. మనం జీతం ఇవ్వడం లేదుగా, పని చేసేందుకు తిండి మాత్రం పెడతాం అంతేగా" అన్నాడు రాజేంద్ర, వార్డెన్‌కు నచ్చ జెపుతూ.

"సరేలే, రేపటి నుండి పంపించు' అన్నాడు వార్డెన్ ఒప్పుకుంటూ.

వెంకయ్య సంతోషంతో పొంగిపోయి రాజేంద్రకు, వార్డెన్‌కు నమస్కారం చేసి, వుషారుగా సారా అంగడికి దారి తీసి తను పీకలదాకా తాగి, స్నేహితులిద్దరికి చెరో గ్లాసు పోయించి, రెండు రూపాయల మిరపకాయ బజ్జీలు కట్టించుకొని ఇంటికి దారి తీసాడు. దారిలో కనిపించిన వాళ్ళందరితోనూ ఈ విషయం చెప్పాడు.

వెంకయ్య వూగుతూ ఇంటికి రాగానే సూరిగాడు, వాడి తమ్ముళ్ళు తండ్రి చేతిలోని పొట్లం చూసి మొదట ఆశ్చర్యపోయి, తరువాత ఆవురావురుమంటూ లాక్కున్నారు.

"ఏమే! మన సూరిగాడికి కాలేజీ హాస్టల్లో క్లీనర్ పని యిప్పించినాను. ఎంత కష్టం పడితినను కుంటావు" అంటూ తను పడిన కష్టాన్నంతా మాటల్లో చూపిస్తూ చతికిలపడ్డాడు నేలమీద వెంకయ్య.

ఆ మాటలు వినగానే తింటున్న మిరపకాయ బజ్జీ వెలక్కాయగా మారింది సూరిగాడికి. కారం నసాళాని కంటింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. గాల్లో ఎగిరే పక్షికి రెక్కలు తెగినట్లయ్యింది.

"అయ్యా! నేను పోను పనికి" అన్నాడు నసుగుతూ భయంగా

"పళ్ళు రాలగొడ్తా! దున్నపోతా! నీ పని కోసం నేను ఎందరి కాళ్ళు పట్టుకుండా ననుకున్నావు! మహరాజు కొడుకు వనుకున్నావా?" అంటూ సూరిగాడిని తన్నడానికి కోపంగా లేచాడు వెంకయ్య

వెంటనే సూరిగాడి తల్లి వెంకయ్యకు, సూరిగాడికి మధ్య అడ్డు నిలిచి, "నువ్వుండు, తాగుబోతు ముండాకొడుకా, పిల్లోడు వాడికేం తెలుసు?" అంటూ సూరిగాడ్ని దగ్గరకు తీసుకొని.

"ఒరే నాయనా! మా బతుకు లిట్లా కడుపు నిండా తిండిలేక, ఒంటికి బట్టల్లేక, సుఖానికి మొహం వాచి ఏడుస్తూనే దొర్లిపోయాయి. కనీసం నువ్వయినా బాగుంటే చూసి సంతోషిస్తాం హాస్టల్లో కడుపు నిండా తిండి పెడతారు ఇక్కడ మాదిరి సగం కడుపుకు అన్నంతిని, సగం కడుపును నీళ్ళతో నింపి నిద్రపోనక్కర్లేదురా పనికి పో నాయనా, బీదోళ్ళం! పని చేసుకోకుంటే తిండి ఎట్లొస్తుందిరా?" అని చెపుతూ ఏడ్చింది. ఏడుస్తూ చెప్పింది సూరిగాడు కూడా తల్లి వొళ్ళో తల పెట్టుకొని ఏడ్చాడు

* * * *

మరుసటి రోజు ఉదయాన్నే ఉన్న చిరుగుల బట్టలు, దుప్పటిని ఒక అతుకుల సంచిలో కుక్కుకొని, కళ్ళలో నీళ్ళు నింపుకొని తండ్రి వెంట హాస్టల్‌కి నడిచాడు సూరిగాడు.

అప్పటికే వాడి స్నేహితుల కీవిషయం తెలిసి పోయింది వాడిచుట్టూ మూగి "మళ్ళెప్పుడొస్తావురా సూరి?" అని ప్రశ్నించారు.

సూరిగాడు బదులు చెప్పకుండా దిగులుగా నడిచాడు.

దారిలో సూరిగాడికి పిప్పర మెంట్లు కొని పెట్టి "హాస్టల్లో అంతా పెద్ద చదువు గల బాబులుంటారు. అల్లరి పనులు చెయ్యకుండా మర్యాదగా పని చెయ్యరా' అంటూ కొడుక్కి హిత వచనాలు చెప్పాడు వెంకయ్య.

వెంకయ్య సూరిగాడ్ని హాస్టల్ మెస్‌లోకి తీసుకెళ్ళి అక్కడ స్టే వార్డెన్‌తో "వీడు నా కొడుకు సార్, ఈ రోజు నుండి క్లీనర్ పనిలోకి వస్తాడు" అని చెప్పాడు.

"ఓహో! వీడేనా? నిన్న వార్డెన్ చెప్పాడులే, బాగా పనిచెయ్యాలి తెలిసిందా?" అన్నాడు స్టే -వార్డెన్.

తెలిసిందన్నట్లు సూరిగాడు తలూపాడు

"నే నెళ్ళొస్తాను" అని వెంకయ్య వెళ్ళిపోయాడు.

సూరిగాడు లోనికెళ్ళే సరికి, సూరిగాడి వయసు వున్న పిల్లలే ఇంకా ముగ్గురు అక్కడ పని చేస్తున్నారు. వీడ్ని చూడగానే "కొత్తగా వచ్చావా?" అని పలుకరించారు.

సూరిగాడు అవునని తలవూపాడు.

"సరే పోయి ప్లేట్లు కడుగు మేము డైనింగ్ హాల్ క్లీన్ చేస్తాము" అని చెప్పారు.

సూరిగాడు ప్లేట్లు కడగటం మొదలు పెట్టాడు. ఓ ఇరవై ప్లేట్లు కడిగే సరికి చేతులు పీకసాగాయి అలవాటు లేక పాపడం వల్ల.

ఇంతలో ఒక కుర్రాడొచ్చి "ఒరే, పిచ్చి నాయాలా! ఒకో ప్లేట్‌ను అంతసేపు కడగ కూడదురా, నీళ్ళలో అలా ముంచి ఇలా తీసి వెయ్యాలి అంతే, ఈ విధంగా కడిగితే ఈ రోజంతా కడిగినా అయిపోవు తెలుసా?" అని మందలించి, నే కడుగుతాను, నువ్వు ఎంగిలి పళ్ళాలు తీసుకొని రాపో! అని పురమాయించాడు.

సూరిగాడు లేచి డైనింగ్ హాల్లోకి వెళ్ళాడు. కొందరు స్టూడెంట్లు టిఫిన్ చేసి వెళ్ళి పోతున్నారు. కొందరు వస్తున్నారు. సూరిగాడు ఎంగిలి పళ్ళేలను ఒక్కొ దాన్ని జాగ్రత్తగా తీయసాగాడు.

ఇంతలో "రేయ్! ఇట్రారా!" అని ఒక మూల నుండి ఒక స్టూడెంట్ గర్జించాడు

సూరిగాడు వెళ్ళాడు.

"ఈ ప్లేటు మీ నాయన తీస్తాడేరా? తిని బాగా కొవ్వు పట్టినారు దున్న పోతుల మాదిరి" తిట్టాడు వాడు.

సూరిగాడు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. మౌనంగా ప్లేటు తీసాడు. కొందరు సగం ఉప్మాను వదిలేసి చేతులు కడిగారు.

పని అయిపోగానే వాడికి కడుపు నిండా టిఫిన్ పెట్టారు. ప్రాణం కాస్త కుదుటబడింది వాడికి

మధ్యాహ్నం భోజన సమయంలో కూడా ఇద్దరు ముగ్గురు తిట్టారు వాడిని.

రాత్రి సర్వర్స్ రూంలో మిగతా పిల్లలతో పాటు పడుకున్నాడు వాడు. కొన్ని క్షణాలకే కింద నుండి నల్లులు, పై నుండి దోమలు దాడి చేసాయి. సూరిగాడికి దోమలు అలవాటే కాని నల్లులే కొత్త.

సూరిగాడు పక్కనే పడుకున్న వంటవాడు లేచి నల్లుల్ని, దోమల్ని బండబూతులు తిట్టి 'ఆ గూట్లో నల్లులమందుంది రేపు ఈ రూములో కొట్టు' అని ఒక కుర్రాడికి చెప్పి పడుకున్నాడు.

సూరిగాడు తల్లిని, తమ్ముళ్ళను తలుచుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు.

* * * * *

సూరిగాడిది, మిగతా పిల్లల దినచర్య సూర్యుడి కంటే ముందే ప్రారంభమవుతుంది. ఐదు గంటలకే లేచి వంటవాడికి కూరగాయలు తరగడం మొదలయిన చిన్న చిన్న పనుల్లో సహాయం చెయ్యాలి తరువాత డైనింగ్ హాల్లో ప్లేట్లు గ్లాసులు సర్దాలి. తొమ్మిదిన్నర వరకు పని చేసి టిఫిన్ తింటారు

తరువాత స్టూడెంట్లు సిగరెట్లు తెమ్మనో, బట్టలు లాండ్రికి ఇచ్చిరమ్మనో ఏదో ఒక పని చెబుతారు. ఒక్కోసారి ఆలస్యమయ్యిందని తిడతారు. ఒక్కోసారి చిల్లర డబ్బులు చేతిలో పెడతారు.

మధ్యాహ్నం భోజనం తయారు చెయ్యడానికి వంట రూంలో వంట వాడికి సహాయం చెయ్యాలి తరువాత రెండు వరకు డైనింగ్ హాల్లో పని. హాస్టల్లో పేకాటా బృందాలుంటాయి వారు పదే పదే టీ తెమ్మనో, సిగరెట్ల కోసం తిప్పుతారు ఒక్కోసారి సర్వర్లు తమ పనిని ఈ పిల్లల మీద తోసేసి వెళ్ళిపోతారు.

సాయంత్రం నాలుగు గంటలకు కాఫీ గ్లాసులు కడగటం, ఐదుగంటల నుండి ఏడుగంటల వరకు కాస్త తీరిక దొరుకుతుంది అది కూడా స్టూడెంట్ల కంట పడకుండా వుంటే

మళ్ళీ ఏడు నుండి తొమ్మిది వరకు డైనింగ్ హాలుపని, కడగటం తుడవటం అలసి పోయిన శరీరాలతో పది గంటలకు నిద్రపోతారు.

మూడు రోజులు గడిచే సరికి సూరిగాడికి ఇంటి మీద బెంగ తీవ్రమయ్యింది. వాడికి కడుపు నిండా తిండి అయితే దొరుకుతూవుంది. కాని వాడికి



స్నేహితులు. అప్యాయంగా మాట్లాడేవారు కరువయ్యారు. ఖాళీ సమయంలో తనతోటి పిల్లలను ఆటలకు పిలిచినా కూడా వారు ఉత్సాహం చూపకపోవడం సూరిగాడ్ని ఆశ్చర్యంలో పడవేసింది. వారు తమ తల్లితండ్రులను వదిలి తిండికోసం చాకిరి చెయ్యడానికి వచ్చిన వాళ్ళు సహజంగా పిల్లల్లో ఆవయసులో ఉండాల్సిన ఉత్సాహం, చురుకుదనం వారిలో మందగించి పోయాయి. పదేళ్ళ వయసులోనే నిర్లిప్తతను అలవరుచుకున్నారు వారు

నాలుగవ రోజు స్టే వార్డెన్‌ను బతిమాలి సూరిగాడు ఇంటికి వెళ్ళాడు. తమ్ముళ్ళు తమకోసం అన్న తెచ్చిన పిప్పరమెంట్లు లాక్కున్నారు

'సూరిగా! నిన్ను చూసి ఎన్నాళ్ళయినట్లు వుందిరా' అంటూ తల్లి వాడిని ప్రేమతో నిమిరింది.

'ఎన్నాళ్ళో అయినట్లు పరుగెత్తుకొచ్చావేరా? పని తప్పించుకుంటే కాళ్ళిరగ్గొడతా' అని తండ్రి మండిపడ్డాడు

స్నేహితులు వాణ్ణి మరిచి పోయి మరో నాయకుణ్ణి ఎన్నుకున్నారు. సూరిగాణ్ణి చూడగానే వాళ్ళంతా పరుగెత్తుకొచ్చి 'ఏరా సూరి! హాస్టల్లో మంచి తిండి పెడతారట గదా! ఎంతదృష్టవంతుడివిరా!' అని వాడిని పొగిడారు

సూరిగాడు స్వేచ్ఛగా ఆడుకుంటున్న వారి వైపు చూసి 'హూ!' అని మూలిగి అక్కడ నుండి వచ్చేసాడు

* * * * *

## ప్రార్థన

బ్రతుకులో రమ్యత
భావాలలో నవ్యత
మదిలో భావుకత
మనుగడలో సవ్యత
మాకు ప్రసాదించు తండ్రీ!

—ఎస్. అబ్దుల్ ఖాలిక్

## సూరిగాడు

వారం రోజులు గడిచిపోయాయి యాంత్రికంగా. ఒకరోజు సాయంత్రం కాఫీ కప్పులు కడిగేసి అలసిపోయిన సూరిగాడు కాసేపు ఎక్కడయినా కూలబడదామనుకుంటుండగా

"ఒరే సూరి!" అని ఓ స్టూడెంట్ పిలిచాడు రూములో నుండి.

"ఏం సార్" అని వెళ్ళాడు సూరిగాడు.

"ఈ బట్టలు ఇస్త్రీ చేయించి తీసుకొని రా" అని పురమాయించాడు.

సూరిగాడు ఆ బట్టలు ఇస్త్రీ చేయించుకొని రూమ్ దగ్గరికి వెళ్ళి "సార్" అని పిలిచాడు.

ఎవరూ పలకలేదు. సూరిగాడు తలుపు తీసుకొని లోనికెళ్ళి ఎవరూ లేకపోవడంతో బట్టలను టేబుల్‌పై పెట్టి వచ్చేసాడు.

ఐదు నిముషాల తర్వాత "సూరి!" అని తీవ్రంగా పిలిచాడా స్టూడెంట్.

ఆ పిలుపులోని కాఠిన్యానికి భయపడుతూ రూములోకి బితుకు బితుకు మంటూ వెళ్ళాడు సూరిగాడు.

సూరిగాడ్ని చూసి ఆ స్టూడెంట్ చాలా తీవ్రంగా–

'గడియారం ఏదిరా?' ప్రశ్నించాడు. సూరిగాడికి అర్థం కాలేదు.

"ఏం గడియారం సార్?" అన్నాడు అమాయకంగా.

"ఏం గడియారమా? నువ్వెత్తుకెళ్ళిన గడియారం" అన్నాడు వెటకారంగా. సూరిగాడు బిక్కచచ్చిపోయి 'అమ్మతోడు. నాకేం తెలియదు సార్' ఏడుపు గొంతుతో అన్నాడు

ఈ గొడవకు నలుగురయిదుగురు స్టూడెంట్సు గుమికూడారు

ఏం జరిగిందంటూ?"

"తెలియదా రాస్కెల్? నువ్వు తప్ప ఇంకెవరొచ్చార్రా రూంలోకి" అంటూ కోపంగా వాడి చెంప మీద పెడీమని కొట్టాడు ఆ దెబ్బకు తూలి ముందున్న కుర్చీ మీద పడ్డాడు సూరిగాడు

"అమ్మా" అంటూ ఏడవసాగాడు సూరిగాడు.

"దొంగతనం చేసింది చాలక, దొంగ ఏడుపు కూడానా?" అంటూ మళ్ళీ తన్నబోయాడా స్టూడెంట్

ఇంతలో అతడి స్నేహితుడు వారించి ఇంగ్లీషులో ఇలా అన్నాడు.

సురేష్! తొందరపడకు. ఈ వెధవలకు వర్కర్స్ యూనియన్ వుంది. వాణ్ణి తంతే లేనిపోని గొడవవుతుంది పోలీసుల పేరు చెప్పి బాగా


బెణుకుల బాధతో తన
గొప్ప రోజు పాడవడం దేనికి?

# నయం చేసే శక్తి మీ చేతుల్లోనే ఉంది.

మీ చేతుల వెచ్చని సౌమ్యమైన స్పర్శ, అయొడెక్స్‌లో గల నయం చేసే శక్తి— ఇవే తనకి కావలసినవి. అందుకే అయొడెక్స్‌ను అందుబాటులో ఉంచుకోండి. ఎందుకంటే అయొడెక్స్‌లో గాయపడిన ధాతువులను నయంచేసే అయొడిన్, నొప్పిని తగ్గించే మిథైల్ శాలిసిలేట్ చేరి ఉన్నాయి.

**అయొడెక్స్ రోజుకు రెండుసార్లు రెండింతలు గుణకారి.**

నొప్పి తగ్గేవరకూ, ఆ తర్వాత రెండు రోజుల వరకూనూ రోజుకు రెండుసార్లు అయొడెక్స్ వాడమని సిఫారసు చేస్తున్నారు డాక్టర్లు. ఎందుకంటే, నొప్పి ఒక లక్షణం మాత్రమే కాగా అసలు సమస్య లోపలి ధాతువులైన గాయం.

కనుక మీ అప్తులు ఎవరైనా బెణుకులు, కండరాల పట్లు, కీళ్ల పట్లు, లేదా ఒళ్ళు నొప్పులతో బాధపడటం జరిగితే కాస్త అయొడెక్స్ మర్దించండి. రోజుకు రెండుసార్లు. తమవి రెండింతలు శీఘ్రంగా మళ్లీ చురుకుగా చేసినందుకు వారు మీకు ఋణపడి ఉంటారు.

SKF —ఎస్‌కెఎఫ్ ఉత్పాదన.   ELL-1509




అయొడెక్స్®—నయం చేసే శక్తి గల నమ్మకమైన బామ్.

బెదిరిద్దాం, భయపడి వాడే తెచ్చిస్తాడు. లేకపోతే రాత్రి పేకాటలో పోయిన మూడు వందలతో పాటు ఇది కూడా పోయిందనుకో. అంత కంటే చేసేదేమీ లేదు."

వర్కర్స్ యూనియన్ పేరు వినేసరికి అతని ఆవేశం కొంచెం తగ్గింది. ఏడుస్తున్న సూరిగాడ్ని చూస తీవ్రంగా.

'రేయ్' వాచీ నువ్వే ఎత్తుకెళ్ళావని నాకు తెలుసు. మర్యాదగా తెచ్చివ్వు. లేకపోతే పోలీసులు కీళ్ళు విరగ్గొట్టి బొక్కలో తోస్తారు" అని బెదిరించాడు

అతని స్నేహితుడు కూడా "రేయ్! పోలీసులంటే ఏమనుకున్నావో? కాళ్ళు చేతులు విరిచేస్తారు. నీ ఇష్టం' అన్నాడు.

సూరిగాడు వెక్కిళ్ళు పెడుతూ, బుగ్గల మీద జారిపోతున్న కన్నీళ్ళను అంగీతో తుడుచు కుంటూ బయటికి వచ్చాడు.

సాయంత్రం ఆరు కావడం వల్ల హాస్టల్లో సందడి లేదు. వర్కర్స్ కూడా ఎవరూ లేరు. కాబట్టి ఈ విషయం చాలా మంది చూడలేదు.

వంటవాడు మటును ఏడుస్తూ వస్తున్న సూరిగాడ్ని చూచి-

"ఏమయిందిరా సూరి?" అని ప్రశ్నించాడు.

సూరిగాడు బదులు పలుకకుండా వర్కర్స్ రూమ్‌లోకి వెళ్ళాడు.

"ఈ స్టూడెంట్లు ఏదో అని వుంటారు" అనుకొని వంటవాడు వెళ్ళిపోయాడు.

వర్కర్స్ రూం చీకటిగా వుంది సూరిగాడి మనసు వలె. చీకటి నిండిన సూరిగాడి కళ్ళకు యమకింకరుల్లాంటి పోలీసులు కన్పిస్తున్నారు.

ఒకసారి తమ వాడలో దొంగతనం చేసినవాణ్ణి పోలీసులు తన్నడం చూసాడు వాడు.

పరుగెత్తుతున్న వాడి వెంట పడి చొక్కా పట్టుకొని బూటుకాలుతో ముందు డొక్కలో తన్నారు. వాడు వెల్లికిలా పడ్డాడు. పడిన వాని మొహం మీద కాలితో తన్నారు. వాడు బంతిలా ఎగిరిపడ్డాడు. ముక్కుల్లో నుండి రక్తం వచ్చింది. ఏడుస్తున్న వాణ్ణి లాఠీలతో బూట్ కాళ్ళతో ఇష్టమొచ్చినట్లు బాది, రక్తసిక్తమై మాంసం ముద్దలాగా వున్న వాడ్ని వ్యాన్‌లోకి విసిరేసి తీసికెళ్ళారు.

ఇప్పుడు తనకు కూడా అదే గతి పడుతుందేమో అని భయపడసాగాడు సూరిగాడు.

వాడికి కళ్ళు మూసినా తెరిచినా పోలీసులు కన్పిస్తున్నారు. చీమ చిటుక్కుమన్నా, పోలీసుల బూట్ల శబ్దం మాదిరి వినిపించ సాగింది వాడికి.

"ఇంటికి పోతే?" అనిపించింది వాడికి. తండ్రి చావబాదుతాడు.

భయంతో వణకసాగాడు సూరిగాడు. వాడి గుండె శబ్దం కూడా స్పష్టంగా వాడికి వినిపించి భయపెట్టసాగింది.

ఆ రాత్రి వాడు భోజనం చెయ్యలేదు. రూంలో నుండి బయటికి కూడా రాలేదు. ఎవరూ అంతగా వాణ్ణి పట్టించుకోలేదు.

# ఈ వేమన పద్యాలు




పెద్దల వచనములు ప్రేమతో జూచి తా
నటుల నడువ బోవ ననువు పడదు
వ్యాఘ్రము గని నక్క వాతను బడ్డట్లు
విశ్వదాభిరామ వినుర వేమ.

రాత్రి నిద్రలో అనేక మార్లు వులిక్కిపడి లేచి కూర్చున్నాడు వాడు.

* * * *

తెల్లవారగానే వంటవాడు వంట కుపక్రమిస్తూ-

"రాత్రి నుండి సూరిగాడు కనిపించలేదు వాడెక్కడున్నాడో చూడ'మని కుర్రాడికి పురమాయించాడు.

ఆ కుర్రాడు వర్కర్స్ రూంలోనూ, వరండాలోను అంతా వెతికాడు సూరిగాడు కన్పించలేదు,

"సూరిగాడు కన్పడలేదన్నా" అని చెప్పాడు.

"పారిపొయ్యుంటాడు, పిచ్చివెధవ – హాస్టల్లో బాగా తిండి పెడతారనుకొని వుంటాడు. కాని ఈ చాకిరి, చీవాట్లకు భయపడి పారిపోయాడు. ఎట్టి చాకిరి పోవాలంటాడు గవర్మెంటోడు. ఈ హాస్టల్లలో ఈ పిల్లలతో చేయించేదాన్ని ఎట్టి చాకిరనక ఏమంటారు? ఇంతింత పెద్ద పెద్ద సదువులు సదువుకున్న మా రాజులుండే ఇలాంటి చోటే పని చేసే వాడికి యిలువలేదు" అని తనలో తాను గొణుక్కుంటూ కూరగాయలు తరగ సాగాడు వంటవాడు.

అతను ఈ మాటలు అంటున్న సమయానికి హాస్టల్ వెనక వున్న పొలంలో అచేతనంగా పడి వున్నాడు సూరిగాడు.

వాడి పక్కనే నల్లుల మందు సీసా పడి వుంది:

కళ్ళు శూన్యంలో చూస్తున్నాయి. ఎండిన డొక్కల్లో చలనం లేదు. చాలా సేపు నరకయాతన అనుభవించినట్లు వికృతంగా మారి వున్న వాడి మొహం మీద ఈగలు మూగి వున్నాయి. □